క్లుప్తంగా

ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలి



సిరికొండ: రాష్ట్రంలో ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలని గల్ఫ్ కార్మికుల అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల రామస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో యూనియన్ జెండాను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికుల బాధలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు గంగాధర్, రవీందర్, సురేందర్, అశోక్, మార్క్స్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ భవనానికి భూమిపూజ



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం మల్లారం గ్రామంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘ భవనానికి శుక్రవారం సంఘ సభ్యులు భూమిపూజ చేశారు. వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచ్ నగేష్, నాయకులు మీసాల మధుకర్‌రావు, బానోత్ గోపాల్‌నాయక్, గాజుల శంకర్, ఉప సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేయాలి



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్‌ని శుక్రవారం జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వైశాక్షి సంతోష్ కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేయాలన్నారు. నాయకులు ముస్తఫా అల్‌కాఫ్, మహేశ్వర్, మహమ్మద్ ఖలీమ్ ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

సుభాష్‌నగర్: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ కోరారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట మహాసభలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. శంతన్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 15, 16, 17 తేదీల్లో మహా సభలను నిర్వహిస్తున్నామన్నారు. సభలను అఖిలభారత విద్యాహక్కు వేదిక చైర్మన్ ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ ప్రారంభిస్తారన్నారు. నాయకులు బాలయ్య, రాజన్న, నాగరాజు, దాసు, ఓమాజీ, పెంటన్న, గంగాధర్, లింగం, భీంరావు పాల్గొన్నారు.

ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలి



సిరికొండ: యువకులు ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని ఉపసర్పంచ్ గాండ్ల సత్యానంద్ తెలిపారు. మండలంలోని మైలారం గ్రామంలో ఆర్మీకి ఎంపికైన ఇద్దరు, సివిల్ కానిస్టేబుళ్లుగా ఎంపికై న ముగ్గురు యువకులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. నిబద్ధతతో చదివితే ఎంతటి లక్ష్యాన్ని అయిన సాధించవచ్చని తెలిపారు. గ్రామస్తులు హరీష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

శివరామ్ మహరాజ్‌కు ఘన స్వాగతం



ఇందల్వాయి: మండలంలోని దేవిఘడ్ ఆలయ పూజారి శివరామ్ మహరాజ్ ఇటీవల ఢిల్లీలో ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. అనంతరం ఆయన శుక్రవారం స్వగ్రామానికి చేరుకున్నారు. స్థానిక గిరిజనులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గిరిజన నేతలు జగత్ సింగ్, నాగేష్ ఉన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటా

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభం



నగరంలో పద్మశాలి కల్యాణ మండపానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: పద్మశాలీలకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానని, ఎళ్లవేలలా అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలో శుక్రవారం పద్మశాలి కల్యాణ మండపం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం భక్త మార్కండేయ మందిర పున:నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పద్మశాలీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. నగరంలోని దుబ్బ చౌరస్తాలో స్ట్రీట్ లైట్లను ఎమ్మెల్యే బిగాల ప్రారంభించారు.

'గృహలక్ష్మి' అందజేత..

నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే బిగాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంత ఇంటి కళ సాకరం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ.3లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 66మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గణేష్‌గుప్తా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం నూతన వధూవరులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తానన్నారు. అలాగే 63మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మేయర్ నీతూ కిరణ్, మున్సిపల్ కమిషనర్ మంద మకరందు, కార్పొరేటర్లు సిరిగాధ ధర్మపురి, చంద్రపట్ల వనిత, భైఖాన్ సుధా మధు, మల్లేష్ యాదవ్, బబ్లు ఖాన్, వెల్డింగ్ నారాయణ, షకీల్, పద్మశాలి సంఘ సభ్యులు గుజ్జెటి వెంకట నర్సయ్య మురళి, యాదగిరి, హన్మాండ్లు, సత్యపాల్, మహేష్ ఉన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎండీఎం కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

ఖలీల్‌వాడి: తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన (ఎండీఎం) కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నగరంలో చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలని, వంటపాత్రలను సరిపడా ఇవ్వటంతోపాటు సరుకులను, గుడ్లు, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, సుజాత, పర్వవ, రామ్‌రెడ్డి, నర్సవ్వ, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్పల్లికి మంత్రి హరీష్‌రావు వస్తున్నారని ముందస్తుగా కార్మికులను అరెస్టు చేయడం సరికాదన్నారు. నాయకులు చక్రపాణి, నర్సింగరావు, హనుమాండ్లు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి



ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

ఖలీల్‌వాడి: తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ధర్నాచౌక్ వద్ద చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈసందర్భంగా వారు రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. యూనియన్ నాయకులు సుకన్య, బలమని, లలిత, షరీఫా తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం పోరాడాలి



నివాళులు అర్పిస్తున్న నాయకులు

భీమ్‌గల్: తమ హక్కుల సాధన కోసం వడ్డెర లు పోరాడాలని వడ్డెర హక్కుల పోరాట సమి తి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సూర సురే ష్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోదుడు వడ్డె ఓబన్న వర్ధంతి సందర్భంగా భీమ్‌గల్‌లో శుక్రవారం వడ్డెర కులస్తులు ఆయనకు ఘన ని వాళులు అర్పించారు. అనంతరం వడ్డెర హక్కు ల పోరాట సమితి సంఘంను ఏర్పాటు చేశా రు. సురేష్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చా లని డిమాండ్ చేశారు. నాయకులు చంద్రం, భాస్కర్, అంజయ్య, రాజు, నరేష్, కుమార్, రాములు, గణేష్, నర్సయ్యలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కానిస్టేబుల్ పోస్టుకు ఎంపిక




ఖలీల్‌వాడి: కమ్మర్‌పల్లి మండలంలోని హాసా కొత్తూర్ గ్రామానికి చెందిన రాజుల అర్వింద్ పోలీస్‌కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఎంటెక్ చేసిన అర్వింద్ ప్రస్తుతం బెంగుళూర్‌లో రూ.20 లక్షల ప్యాకేజీ డిజైన్ ఇంజనీర్‌గా పనిచేస్తూనే పట్టువదలకుండా కానిస్టేబుల్ జాబ్ కొరకు మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు. దీంతో శుక్రవారం ఇంపాక్ట్ ఫౌండేషన్, హెచ్‌డీఎఫ్‌సీ ప్రతినిధులు అయనను సన్మానించారు. ఉట్నూర్ నరేష్, మాలవత్ పావని ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు– మన బడి కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ శ్రీధర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఏఈ సూచించారు. సర్పంచ్ గడ్డం రాధకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఉప సర్పంచ్‌రవీందర్ పాల్గొన్నారు.

విపక్ష నేతల ముందస్తు అరెస్ట్



సిరికొండ: మండలంలోని కాంగ్రెస్, సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీల నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. మంత్రి హరీష్‌రావు ధర్పల్లి పర్యటనను పురస్కరించుకొని వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. నాయకులు బాకారం రవి, భూషణ్‌రెడ్డి, సంతోష్, నవీన్‌రెడ్డి, రమేష్, భాస్కర్‌రెడ్డి, గంగారెడ్డి, రామకృష్ణ, రమేష్ ఉన్నారు.

పత్రిక స్వేచ్ఛపై దాడి సరికాదు

నిజామాబాద్‌అర్బన్: పత్రికాస్వేచ్ఛపై కేంద్రం దాడి సరికాదని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ పేర్కొన్నారు. ఈమేరకు నగరంలో సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహం చేశారు. నాయకులు సంతోష్, శివ, సిద్దార్థ్, శశాంక్, దీపక్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పలువురు ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లను స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. నాయకులు అజీమ్, నరేష్ నాయక్, కన్నీరాం, మొచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: అక్రమ పద్ధతిలో పర్మిషన్ పొందిన నారాయణ హై స్కూల్ గుర్తింపును రద్దు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు జన్నారపు రాజేశ్వర్, దేవిక, విజయ్, వివేక్, వంశీ, మనోజ్ పాల్గొన్నారు.

మార్చురీకి అనాథశవం తరలింపు

ఖలీల్‌వాడి: నగరంలోని ఖలీల్‌వాడి ప్రాంతంలో అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. దీంతో శుక్రవారం సాయంత్రం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, పోలీసులకు సమాచారం అందించి, అనాథ శవాన్ని మార్చురీకి తరలించారు. పోలీస్ సిబ్బంది, సంస్థ సిబ్బంది కాసుల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

నియామకం..

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంజీవ్



సిరికొండ: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిరికొండకు చెందిన పిప్పెర సంజీవ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా శ్రీలత



నిజామాబాద్‌నాగారం: బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నల్లగంటి శ్రీలత నియమితులయ్యారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శ్రీలతకు శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ నియామకపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, ధర్మనం దేవేందర్, నారాయణ రావు నాని, శంకర్, స్వామి, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

బీసీ ఐక్యవేదిక నగర అధ్యక్షుడిగా వివేకానంద

నిజామాబాద్‌నాగారం: బీసీ ఐక్యవేదిక నగర అధ్యక్షుడిగా దాసరి వివేకానంద నియమితులయ్యారు. నగరంలోని బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో శుక్రవారం ఆయనకు రాష్ట్ర నాయకులు నియమకపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్, దేవగౌడ్, కిషన్ ఉన్నారు.

బీడీ కార్మికులకు జీవనభృతి అందించాలి



ఖలీల్‌వాడి: ఎన్నికల కోడ్ వచ్చేలోపే బీడీ కార్మికులకు అందరికీ రూ.2016 జీవనభృతి ఇవ్వాలని తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం(బీఎల్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీడీ పరిశ్రమలోని వారందరికీ షరతులు లేకుండా జీవనభృతి అందించాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామన్నారు. నాయకులు సయ్యద్, వేణు, గంగాధర్, సాయిబాబా, స్వరూప, జమున, మాధురి, గోరేబీ, ప్రవంతి, భారతీ, సరిత, భాగ్య, సాయమ్మ ఉన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఖలీల్‌వాడి: మొక్కజొన్న పంట చేతికి వచ్చినా ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల పక్షాన నిరసన కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



రుద్రూర్: వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోటగిరి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ సూచించారు. మండలంలోని రాణంపల్లి గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఆరోగ్యంపై పలు జాగ్రత్తలు, సూచనలు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించారు. అధికారులు జ్యోతి, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీవో గౌస్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రావణ్‌కుమార్ ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. సిబ్బంది అలీ, సరస్వతీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ధర్పల్లిలో సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు



బోటులో ప్రయాణిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

ధర్పల్లి: మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్‌గుప్తా, ఎంపీ బీబీపాటిల్ శంకుస్థాపన చేశారు. ధర్పల్లిలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. మినీ ట్యాంక్‌బండ్ ఊర చెరువులో పర్యాటకుల కోసం ఏర్పాటుచేసిన బోటింగ్‌ను ప్రారంభించారు. బోటింగ్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్‌గుప్తా ప్రయాణించారు. వాడి వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని గడ్కోల్ వద్ద కప్పల వాగుపై నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శంకుస్థాపన చేశారు. కొండూర్ వద్ద వాగులపై నిర్మించిన రెండు వంతెనలను ప్రారంభించారు. జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, ఎంపీపీ సంగీతరాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ తిర్మల్, సిరికొండ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



తూంపల్లిలో చీరలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

సిరికొండ: మండలంలోని తూంపల్లి, తాళ్లరామడుగు, పోతునూర్, న్యావనంది తదితర గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను స్థానిక ప్రజాప్రతినిధులు శుక్రవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, సర్పంచ్ బాలమణిమల్లేష్, ఎంపీటీసీ లింగం, సర్పంచులు చిన్నరెడ్డి, మంజుల బాలయ్య, శ్రీనివాస్ పంపిణీ చేశారు.



బాలానగర్‌లో..

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, సర్పంచులు పుప్పాల శ్రీనివాస్, నిహారిక, లత దేవరాజ్, మహేశ్వర్, ఎంపీటీసీలు గంగారెడ్డి, గంగాధర్, పోతేరాజు, కార్యదర్శులు భరత్‌కుమార్, హరీష్, నరేష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులు పరిసరాల శుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని నిజామాబాద్ డివిజన్ రెడ్‌క్రాస్ చైర్మన్, పిల్లల వైద్యనిపుణులు శ్రీశైలం సూచించారు.మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మోపాల్‌శాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు సానిటరీ న్యాప్కిన్స్, హైజీన్ కిట్స్ పంపిణీ చేశారు. చైర్మన్ బుస్సా ఆంజనేయులు, ఈసీ మెంబర్ తోట రాజశేఖర్, వెంకటేశ్వర్లు, కోశాధికారి కరిపె రవీందర్, ప్రిన్సిపాల్ మాధవీలత, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్పల్లికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



సిరికొండ: ధర్పల్లిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పర్యటన నేపథ్యంలో శుక్రవారం మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ సంగీతరాజేందర్, జెడ్పీటీసీ మాన్‌సింగ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, లింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో వెళ్లారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,200	వెండి (కిలో)	72,000
22 క్యారెట్స్	54,482	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)


చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	100	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1: మాడ్-2023-(తెలుగు)-10.35, 10.30 : స్కంద(తెలుగు)-1.20,7.25; రూల్స్ రంజన్(తెలుగు)-4.25
- స్క్రీన్-2: చిన్న(తెలుగు)-10.40,4.30; మాడ్-2023(తెలుగు)-1.40; జవాన్(హిందీ)- 7.20; మిషన్ రాణిగంజ్(హిందీ)-10.30
- స్క్రీన్-3: చిన్న(తెలుగు)-1.30 10.30; మామా మశ్చీంద్ర(తెలుగు)- 4.30; రూల్స్ రంజన్(తెలుగు)- 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1: మిషన్‌రాణిగంజ్(హిందీ)-10.00, 10.25; మామా మశ్చీంద్ర(తెలుగు)-1.00; మాడ్(తెలుగు)-4.10; జవాన్(హిందీ)- 7.00
- స్క్రీన్-2: ది క్యార్సిస్ట్(ఇంగ్లీష్)-1.00; స్కంద(తెలుగు)- 3.35; మామా మశ్చీంద్ర(తెలుగు)-7.05; మాడ్(తెలుగు)-10.15
- స్క్రీన్-3: ది క్యార్సిస్ట్(ఇంగ్లీష్)-10.35; చిన్న(తెలుగు)-1.10; మిషన్ రాణిగంజ్(హిందీ)-4.10
- స్క్రీన్-4: రూల్స్ రంజన్(తెలుగు)-10.00; 800(తెలుగు)-1.20; మంత్ ఆఫ్ మధు(తెలుగు)-4.40; ది క్యార్సిస్ట్(ఇంగ్లీష్)-7.40; స్కంద(తెలుగు)-10.15

- **దేవి:** మాడ్(తెలుగు)-11.15 2.15; రూల్స్ రంజన్(తెలుగు)-6.00 9.15
- **నటరాజ్:** చిన్న (తెలుగు)
- **లలితామహల్:** మామా మశ్చీంద్ర(తెలుగు)-11.15 6.15; చంద్రముఖి-02 (తెలుగు)-2.15, 9.15
- **విజయ్:** స్కంద (తెలుగు)